05ATP19_05ATP19.qxd 19-02-2026 PM 11:33 Page 1



# కాలిన మామిడితోటను పరిశీలించిన మాజీ మంత్రి శైలజానాథ్

**పుట్లూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**



కాలిన మామిడితోటను పరిశీలిస్తున్న శైలజానాథ్

పుట్లూరు మండలం బాలాపురం గ్రామ సమీపంలోని వైఎస్ఆర్ సిపి ప్రచార విభాగం మండల కన్వీనర్ దాసోల్ల పవన్‌కుమార్‌కు చెందిన మామిడితోటకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, వైసిపి శింగనమల నియోజకవర్గం ఇన్‌చార్జ్ శైలజానాథ్ తోట వద్దకు వెళ్లి కాలిన మామిడితోటను పరిశీలించి పవన్‌కుమార్‌ను పరామర్శించారు. పవన్‌కుమార్ తనకున్న 4 ఎకరాల్లో 15 సంవత్సరాలుగా మామిడితోటను సాగుచేస్తున్నాడు. పవన్‌కుమార్ వారం రోజుల క్రితం శ్రీశైలం వెళ్లి వచ్చాడు. తోట వద్దకు వెళ్లి చూడగా పూతతో వున్న 70 మామిడిచెట్లు కాలిపోయాయి. వీటితో పాటు డ్రిప్పు పరికరాలు, విద్యుత్ మోటర్, కేబుల్ కాలిపోయి దాదాపు 2 లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని పవన్ కుమార్ తెలిపారు. మామిడి తోట పూత దశలో ఉన్న సమయంలో ఇలా జరిగి చెట్లు కాలిపోవడం చాలా బాధాకర మన్నారు. ఇలాంటి సంఘటనలను ఉపేక్షించబోమన్నారు. ఇలాంటి సమయం లోనే మనోధైర్యంతో ఉండాలని, అండగా ఉంటామని పవన్‌కుమార్‌కు శైలజానాథ్ భరోసా ఇచ్చారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి త్వరగా చర్యలు తీసుకోవాలని పుట్లూరు మండల సిఐని కోరారు. ఈ ఘటనకు సంబంధించి మండల తహ శీల్దార్‌తో మాట్లాడి పరిహారం వచ్చేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పుట్లూరు మండల అధ్యక్షులు పొన్నపాటి మహేశ్వర్‌రెడ్డి, సీనియర్ నాయకులు నాగేశ్వర్‌రెడ్డి, సర్పంచు కృష్ణారెడ్డి, బాబు, నియోజకవర్గ చేనేత విభాగం అధ్య క్షులు సురేష్, మండల ప్రధాన కార్యదర్శులు నారాయణస్వామి, మల్లికార్జునరెడ్డి, నాగేశ్వర రావు, నీలకంఠరెడ్డి, రమణారెడ్డి, బిసి నారాయణస్వామి, భైయేష్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ హరికృష్ణలతో పాటు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హంసవాహనంపై విహరించిన పరమేశ్వరుడు

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**



మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన బుగ్గరామలింగేశ్వరస్వామి గురువారం రాత్రి హంసవాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మలు స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి అనంతరం ప్రత్యేక పుష్పాలతో అలంకరించారు. అదేవిధంగా రాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు నిర్వహించారు. అదేవిధంగా సీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి, నవగ్రహాలకు అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి వసంతోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అర్చకులు రంగులు చల్లుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. రాత్రి స్వామివారు మేళతాళాల నడుమ హంసహవానంపై పురవీధుల్లో విహరించారు. పెద్దఎత్తున భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. హాజరైన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ రామాంజనేయులు, ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్‌నాయుడు, కమిటీ సభ్యులు చవ్వా రంగనాథరెడ్డి, ఆలయ సిబ్బంది విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సామ్రాజ్యస్థాపనకు ఛత్రపతి శివాజీ చేసిన కృషి మరువలేనిది



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

హిందూ సామ్రాజ్యస్థాపనకు ఛత్రపతి శివాజీ చేసిన కృషి మరువలేనిదని జైశ్రీరాం భక్తమండలి తాడిపత్రి అధ్యక్షులు నిచ్చెనమెట్ల రాధాకృష్ణ పేర్కొన్నారు. ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా జైశ్రీరాం భక్తమండలి సభ్యులతో కలిసి గురువారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ నుండి సిబి రోడ్డు మీదుగా వైఎస్ఆర్ సర్కిల్, గాంధీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశమంతా ముస్లిం పాలనలో వుండాలని మొగల్ సామ్రాజ్య రాజులు అనేక రాజ్యాలపై దండెత్తి చాలా సామ్రాజ్యాలను తమ ఆదీనంలోకి తీసుకున్నారని వారిని ఎదిరించి హిందూ సామ్రాజ్యస్థాపనను ఛత్రపతి శివాజీ చేసిన కృషి హిందువులకు మనోధైర్యం కల్పించిందన్నారు. గెరిల్లా యుద్ధంలో మొగల్ సైన్యాన్ని ముప్పుతిప్పలు పెట్టి వారిపై విజయం సాధించారన్నారు. ఆయన ధైర్య సాహసాలను అప్పటి మొగల్ చక్రవర్తి ఔరంగజేబే ప్రసంశించారన్నారు. హిందూ సామ్రాజ్యస్థాపనకు శివాజీ చేసిన సేవలు గుర్తుపెట్టుకుని ఆయన అడుగు జాడల్లో ముందుకెళ్లాలని రాధాకృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జైశ్రీరాం భక్తమండలి సభ్యులు గంగాధర్‌యాదవ్, నారాయణస్వామి, శివారెడ్డి, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేత

- దాతకు ఘన సన్మానం



క్రీడా సామాగ్రిని అందజేస్తున్న దృశ్యం

**యాడికి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

యాడికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం బోయరెడ్డిపల్లి వద్ద ఉన్న అదాని సిమెంట్ సంస్థ ఉద్యోగి రామ్‌రాజ్ (సిఎస్ఆర్) క్రికెట్ బ్యాట్స్, హెల్మెట్, వికెట్స్, వాలీ బాల్స్, నెట్, టీ షర్ట్స్ పాఠశాల సిబ్బందికి అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు సీతారామాంజనేయులు తెలిపారు. పాఠశాలలో క్రీడా స్ఫూర్తి కలిగిన విద్యార్థులు విశేష ప్రతిభ చూపుతున్న క్రీడాకారులు మెండుగా ఉన్నట్లు వారికి సరిపడా క్రీడా సామాగ్రి అందుబాటులో లేదన్న సమాచారాన్ని గతంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ శ్రీనివాస్‌యాదవ్ సిమెంట్ కర్మాగారం వద్దకు వెళ్లి సిఎస్ఆర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందుకు స్పందించి క్రీడా సామాగ్రి అందజేసినట్లు శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. వారి సహకారానికి కృతజ్ఞతగా శ్రీనివాస్‌యాదవ్ దాతలను శాలువాతో సత్కరించి భవిష్యత్తులో పాఠశాలకు మరింత సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, వారిస్, పిడిలు చంద్రకళ, శివశంకర్, రాజు, రాజశేఖర్‌నాయుడు, శ్రీదేవి, జయలక్ష్మి, మంజుల వాణి, తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగను కలిసిన యాడికి ఎంఆర్‌పిఎస్ నాయకులు

**యాడికి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**



మందకృష్ణ మాదిగను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం విచ్చేసిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగను గురువారం యాడికి మండల ఎంఆర్‌పిఎస్ అధ్యక్షుడు పాతకుట్ల బాలు మాదిగ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మందకృష్ణ మాదిగను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ ఉపాధ్యక్షుడు నల్లప్ప మాదిగ, ప్రధాన కార్యదర్శి జానకిరాముడు మాదిగ, గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు మాదిగ, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు ఎంపి పుల్లయ్య మాదిగ, రాజారత్న మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# అగాపే ఆశ్రమంలో అన్నదానం



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**యాడికి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

యాడికి మండల కేంద్రం కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉక్కిసల లక్ష్మీదేవి 4వ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె పెద్ద కొడుకు నాగయ్య, భార్య కిట్టమ్మ, చిన్న కొడుకు వెంకటరమణ భార్య ఓబులమ్మ, మనవళ్ల వెంకటరమణ, రాంప్రసాద్, హరికృష్ణ, మనవరాళ్ళు ఆశ్రమంలోని వృద్ధులు, నిరాశ్రయులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమం ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి అభినందనలు తెలిపారు.

# నారాయణ పాఠశాలలో సైన్స్‌ఫేర్



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినిలు

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని బుక్కపట్నం వీధిలో వున్న నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ అమర్నాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు మెదడుకు సంబంధించి న్యూరాన్ ప్రతిమను ప్రదర్శించి తోటి విద్యార్థులకు వివరంగా తెలియజేయడం జరిగింది.

# ఘనంగా శివాజీ జయంతి వేడుకలు




ఛత్రపతి శివాజీ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**యాడికి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని విజన్ పాఠశాలలో గురువారం మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథ్ మాట్లాడుతూ మొఘల్ సామ్రాజ్యం పూర్తిగా హిందుస్థాన్‌ను ఆక్రమించుకుంటున్న తరుణంలో ఒక నిప్పు కనికలాగా ఛత్రపతి శివాజీ వచ్చి గెరిల్లా యుద్ధ తంత్రంతోను, నైపుణ్యంతోను వీరోచితంగా పోరాడి ప్రపంచ దేశాలకు భారతదేశం యొక్క శక్తి, యుక్తులను చాటి చెప్పారని ఆయన పరమత సహనం కలవాడని, మహిళల పట్ల ఏ విధంగా నడుచుకోవాలో అందరికీ ఆదర్శప్రాయుడయ్యారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కలిమిశెట్టి నాగముని పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**



అనంత రూరల్ మండలం సోములదొడ్డి పంచాయతీ ఉప సర్పంచు పామురాయి కలిమిశెట్టి వెంకటరమణ తండ్రి కలిమిశెట్టి నాగముని అనారోగ్యం తో తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పాముూరాయి గ్రామానికి చేరుకుని వారి ఆత్మకు శాంతి చేకూరలని ఆ దేవున్ని ప్రార్థిస్తూ వారి భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన కుటుంబానికి భరోసా కల్పించారు.

కలిమిశెట్టి నాగముని పార్థివ దేహానికి నివాళులర్పిస్తున్న ← తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి.

# 122 సంవత్సరాల తర్వాత కోణార్క్ పునరుద్ధరణ

**కోణార్క్, ఫిబ్రవరి 19:** ఒడిశాలోని 13వ శతాబ్దపు కోణార్క్ సూర్య దేవాలయ గర్భ గుడిలోకి త్వరలో భక్తులు ప్రవేశించే అవకాశం రానున్నది. ప్రస్తుతం ఆ స్థలం ఇసుకతో నిండి ఉంది. దాన్ని ఇప్పుడు తొలగిస్తున్నారు. ఆలయం వెనుక ఉన్న 15 అడుగుల ఎత్తయిన గోడ కూలిపోకుండా నిరోధించడానికి బ్రిటిష్ పాలకులు 1903-04లో గర్భ గుడిని వేల టన్నుల ఇసుకతో నింపారు. జగ్‌మోహన్ హాల్‌గా పిలిచే ఈ ప్రాంతంలోకి శతాబ్దం పాటు ఎవరూ ప్రవేశించలేదు. తాజాగా భారత పురావస్తు శాఖ, ఐఐటీ మద్రాస్ నిపుణులతో కూడిన బృందం ఈ ఇసుకను తొలగించే పని చేపట్టింది. మొత్తం 122 సంవత్సరాల తర్వాత ఇపుడు ఈ పురాతన దేవాలయం ఉనికిలోకి వస్తోంది. ఇసుకను తరలించిన తర్వాత లోపలి గోడల పటిష్ఠతను పరిశీలించి గుడి పునర్ నిర్మాణంపై ఓ నిర్ణయం తీసు కోనున్నారు. పురావస్తుశాఖ, ఐఐటి మద్రాసు నిపుణులతో ఉన్న 30 మంది బృందం శాస్త్రీ యపద్ధతిలో నిర్వహిస్తోంది. నిర్మాణంపై ఒత్తిడిని పర్యవేక్షించేందుకు 40 హైప్రెసిషన్ సెన్సార్లు కూడా ఏర్పాటుచేసారు. తాజ్‌మహల్ తర్వాత దేశంలో అత్యధికంగా సందర్శకులను ఆకర్షిస్తున్న స్మారకాల్లో కోణార్క్ రెండోది.

# ఫిబ్రవరి 23 నుంచి అంగన్వాడిల రిలే దీక్షలు



సిడిపిఓకు వినతిపత్రం అందజేస్తున్న ఏఐటియుసి అంగన్వాడి కార్యకర్తలు

**కదిరి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని ఫిబ్రవరి 23 నుంచి 27 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 3 సంఘాలు ఏఐటియుసి, సిఐటియు, ఐఎఫ్‌టియుల ఆధ్వర్యంలో అంగన్వాడి అనుబంధ పిలుపు మేరకు రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజినేయులు పేర్కొన్నారు. గురువారం స్థానిక సిడిపిఓకి అందుకు సంబంధించి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2019 నుంచి అంగన్వాడి వేతనాలు పెంచలేదని, వేతనాల పెంపు 2023 డిసెంబర్‌లో 42 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించినా ఆ సమయంలో ముగింపు సందర్భంగా అంగన్వాడీ వేతనాలు పెంచడంతోపాటు ఇతర సమస్యలు పరిష్కరిస్తామని గత ప్రభుత్వం మినిట్స్ కాపీ ఇచ్చినప్పటికీ కూటమి ప్రభుత్వం వచ్చినప్పటికీ ఎన్ని మార్లు విన్నవించినా నేటి వరకు సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తారేమోనని ఆశించినప్పటికీ నిరాశ మిగిలిందన్నారు. కొత మందికి అర్హత ఉన్నా మినీ వర్కర్లకు 10వ తరగతి పాసైనా మెయిన్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయలేదన్నారు. 1810 మినీ సెంటర్లు క్వాలిఫికేషన్ లేదని మెయిన్ సెంటర్లుగా మార్చకుండా వీరు మినీ వర్కర్లుగా, హెల్పర్లుగా పని చేస్తూ ఉన్నారని సెంటర్ నిర్వాహణ, కావాల్సిన అనుభవం ఉందని, కావున ప్రభుత్వం స్పందించి క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోషియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు భాగ్యలక్ష్మి, సుశీల, కదిరి ప్రాజెక్టు లీడర్లు శాంతి, కుంతాల, శారద, లక్ష్మిదేవి, లక్ష్మి, సుశీలలు పాల్గొన్నారు.

# శ్రీ వైకుంఠ నారాయణస్వామి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు సన్మానం



తహశీల్దారును సన్మానిస్తున్న దృశ్యం

**నంబుల పూలకుంట ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

స్థానికంగా నిర్వహించిన కార్యక్రమంలో శ్రీ వైకుంఠ నారాయణస్వామి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో తహసిల్దార్ దేవేంద్ర నాయక్‌ను ఘనంగా సన్మానించారు. ట్రస్ట్ చైర్మన్ సాకివేల నరసింహులు దుస్సాలువ కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పేద ప్రజలకు, రైతులకు సకాలంలో ఎలాంటి ఆలస్యం లేకుండా సేవలు అందిస్తూ ప్రజాభిమానాన్ని పొందుతున్న తహసిల్దార్ దేవేంద్ర నాయక్‌ను ఆయన ప్రశంసించారు. మండల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఆయన మరిన్ని ఉన్నత హోదా పదవులు రావాలని ఇంకా ఉత్తమ అవార్డు రావాలని. వారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ వైకుంఠ నారాయణస్వామి దీవెనలు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీధర్, విఆర్‌వోలు రఘు, నాగరాణి, దీపిక, రెవిన్యూ సిబ్బందివెంకట్ డీలర్ జయచంద్ర రెడ్డి తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కమ్ముకుంటున్న యుద్ధమేఘాలు..

## ఇరాన్‌ను చుట్టుముడుతున్న వార్‌షిప్‌లు, విమానాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 19:** పశ్చిమాసియాపై యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. ఏ క్షణమైనా ఇరాన్‌పై అమెరికా దాడి జరగవచ్చన్న ఆందోళన పెరుగుతోంది. ఇరాన్‌తో ఉద్రిక్తతలు కొనసా గుతున్న నేపథ్యంలో గడచిన 24 గంటల్లో 50కిపైగా యుద్ధ విమానాలను పశ్చిమాసియాకు అమెరికా తరలించడం ప్రాధాన్యతను సం తరించుకుంది. ఇరాన్ సరిహద్దుకు సమీపంలోని తన వైమానిక, నౌకాదళ సామర్థ్యాన్ని బలో పేతం చేసే ప్రయత్నంలో భాగంగా 50కిపైగా ఎఫ్16, ఎఫ్22, ఎఫ్35 యుద్ధ విమానాలను మోహరించినట్లు అమెరికన్ మీడియా ప్రకటించింది. పెద్ద సంఖ్యలో యుద్ధ విమానాలు పశ్చిమాసియా దిశగా పయనిస్తున్నట్లు స్వతంత్ర విమాన ట్రాకింగ్ డాటా సూచించింది. ఇరాన్ అణు కార్యకలాపాలపై అమెరికా, ఇరాన్ ప్రతి నిధుల మధ్య పరోక్ష చర్చలు సాగుతున్న నేప థ్యంలో తాజా పరిణామాలు చోటుచేసుకు న్నాయి. ఇరాన్ అణుకార్యక్రమంపై ఆందోళనలు కొనసాగుతూ ప్రత్యక్ష పోరు అనివార్యంగా కనిపిస్తున్నప్పటికీ దౌత్యపరమైన ప్రయత్నాలు మాత్రం ఇటీవల కొన్ని వారాలుగా జరుగు తున్నాయి. తన బలాన్ని మరింత ప్రదర్శిం చేందుకు అమెరికా ప్రపంచంలోనే అతిపెద్ద విమాన వాహక నౌక యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్‌ను పశ్చిమాసియాకు తరలిస్తోంది. కరీబియన్‌లో ఉన్న ఈ యుద్ధ నౌకకు గతవారం అమెరికా కొత్త బాధ్యతలు అప్పగించినట్లు తెలుస్తోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ త్వరలోనే సైనిక చర్యను ప్రారంభించే అవకాశం ఉందని యాక్సియోస్ వార్తాసంస్థ వెల్లడించింది. గత ఏడాది జరిగిన 12 రోజుల ఘర్షణలతో పోలిస్తే రానున్న దాడి విస్తృతి చాలా పెద్దదని, కొన్ని వారాలపాటు ఘర్షణలు కొనసాగే అవకాశం ఉందని సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ యాక్సియోస్ ప్రత్యేక కథనం ప్రచురించింది. చిన్నపాటి కార్యాచరణలతో కూడిన దాడికి ట్రంప్ ప్రభుత్వం సన్నాహాలుచేస్తున్నా పూర్తి స్థాయి సైనిక చర్యగా మారుతుందని యోక్సియోస్ తెలిపింది. ఇజ్రాయెల్‌తో కలసి అమెరికా సైనిక చర్యకు దిగవచ్చని, ఇది ప్రాంతీయ సైనిక ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం ఉందని వార్తాసంస్థ పేర్కొన్నది. జెనీవాలో జరిగిన తాజా అణు చర్చలుసహా దౌత్య స్థాయి చర్చలు కొనసాగుతున్నప్పటికీ అవి ఫలప్రదమయ్యే అవకాశాలు కనపడడం లేదన్న అంచనాలు న్నాయి. మీ యుద్ధనౌక కన్నా మా ఆయుధం ప్రమాదకరమని ఇరాన్ సుప్రీం నాయకుడు అయాతొల్లా అలీ ఖమేనీ అమెరికాకు ప్రత్యక్ష హెచ్చరికలు జారీచేశారు. అమెరికన్ యుద్ధ నౌకలను సముద్రం అడుగుభాగానికి పంపగల ఆయుధాలు ఇరాన్ వద్ద ఉన్నాయని ఖమేనీ తెలిపారు. ఇరు దేశాల మధ్య జెనీవాలో అణు చర్చలు తిరిగి ప్రారంభమైన నేపథ్యంలో ఖమేనీ నుంచి ఈ హెచ్చరికలు జారీ కావడం గమనార్హం. అమెరికా విమానవాహక నౌక యూఎస్ ఎస్ గెరాల్డ్ ఆర్. ఫోర్డ్ తీవ్రంగా దెబ్బతిన్నట్లు, సముద్రంలో మునిగిపోతున్నట్లు చూపించే ఏఐ ఫొటోను ఖమేనీ షేర్ చేశారు. ఇరాన్ వైపు ఓ యుద్ధ నౌకను పంపినట్లు అమెరికన్లు నిరంతరం చెబుతుంటారని ఎక్స్‌లో ఖమేనీ చెపుతూ ఆ నౌకను సముద్రం అడుగుకు పంపగల ఆయుధం మరింత ప్రమాదకరం అని ఆయన వ్యాఖ్యానించారు. ఆయుధ సంపత్తిలో తమకు ఎవరూ సాటిలేరంటూ అమెరికా చెబుతున్న మాటలను ఆయన కొట్టివేశారు. తన దేశానికి ప్రపంచంలోనే అత్యంత బలమైన సైన్యం ఉందని అమెరికా అధ్యక్షుడు చెబుతు న్నారని అత్యంత బలమైన సైన్యం కూడా కొన్ని సార్లు తన కాళ్లపై నిలబడలేనంతగా దెబ్బలు తింటుంది అని ఖమేనీ వ్యాఖ్యా నించారు. ఇరాన్ రాజధాని టెహ్రాన్ ప్రావిన్సు లో బుధవారం మంటలు చెలరేగాయి. పరంద్ నగరంలోని ఓ భవనం పైనుంచి దట్టమైన పొగలు కమ్ముకుంటున్న దృశ్యాలు సోషల్ మీడియాలో కనిపించాయి. ఆ ప్రదేశంలో పేలుడు సంభవించినట్లు ప్రాథమిక ఆన్‌లైన్ నివేదికలు పేర్కొన్నాయి. భవనం సమీపంలోని నది ఒడ్డున రెల్లు గడ్డి అంటుకోవడం వల్ల పొగ ఏర్పడిందని ఇరాన్ ప్రభుత్వ ప్రసార సంస్థ ఐఆర్ఐబీ తర్వాత తెలిపింది.

# హిందూ ధర్మపరిరక్షకుడు శివాజీ మహారాజ్

- ఘనంగా ఛత్రపతి జయంతి వేడుకలు



చత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న బిజెపి నాయకులు

**ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

పరాయి దేశస్తుల పాలనలో హిందూవులపై బలవంతపు మతమార్పిడలను అరికట్టి హిందూ ధర్మాన్ని పరిరక్షించిన గొప్ప హైందవుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని పలువురు హిందూవాదులు పేర్కొన్నారు. చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా స్థానిక అంబేద్కర్ కూడలిలో గురువారం శివాజీ చిత్రపటం ఏర్పాటు చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మిఠాయిలు పంచిపెట్టి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన యుద్ధ తంత్రాలతో శక్తిమంతులైన మొగల్ చక్రవర్తులు, ఆదిల్ షాహీ, నిజాంషాహీలను వణికించిన అద్వితీయమైన పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ అన్నారు. తన మతానికి భంగం కలగకుండా, పరమత సహనంతో రాజ్యాన్ని పాలించిన లౌకిక పాలకుడు, ధీశాలి, రాజనీతిజ్ఞుడు, పటిష్ట మరాఠా సామ్రాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ అన్నారు. ప్రతి హిందువు చత్రపతి శివాజీ ఆశయాలను కొనసాగించాలని కోరారు. పోలీస్ స్టేషన్ సమీపంలో హైవే జంక్షన్ వద్ద శివాజీ విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు డాక్టర్ హరిక్రిష్ణ, సీనియర్ నాయకులు సున్నంపల్లి రంగారెడ్డి, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నాగప్ప, వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు గణేష్, నవీన్, అరవింద్, వీర, మనోజ్, విష్ణు, చంద్ర మౌళి, సురేష్, రామాంజి, అజయ్, అనీల్, చరణ్, సంతోషులు పాల్గొన్నారు.

# బాధితున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి



శ్రీనివాసులు పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

రూరల్ మండలం ఇటుకులపల్లి గ్రామానికి చెందిన బండారు శ్రీనివాసులు అనంతపురంలోని మార్క్ హాస్పిటల్‌లో గుండె శస్త్ర చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మార్క్ హాస్పిటల్‌కి వెళ్లి శ్రీనివాసులునిపరామర్శించారు. ఆయన ఆరోగ్యం పరిస్థితిపై ఆరా తీశారు చికిత్స అందిస్తున్న వైద్యులు తో మాట్లాడి యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని. ధైర్యంగా ఉండాలన్న మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి భరోసా కల్పించారు.

# మండలంలోని రైతులందరూ విశిష్ట సంఖ్య పొందాలి

**మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకట కుమార్**

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

అనంతరూరల్,మండలంలోని రైతులు అందరు విశిష్ట సంఖ్యను పొందాలని ఏ ఓ వెంకట కుమార్ కోరారు.పీ ఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ, వ్యవసాయ యాంత్రికరణ, ఎరువుల పంపిణి మరియు వివిధ రకాల ప్రభుత్వ పథకాలు మరియు సంక్షేమ కార్యక్రమాలకు అర్హులు కావడానికి పట్టాదారు పాస్ బుక్ కలిగిన ప్రతి రైతు విశిష్ట సంఖ్య రిజిస్ట్రేషన్ కోసం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరి చేశారని ఏ ఓ వెంకట కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా దద్దపు 2000 మంది లబ్ధిదారులు ఇంకా నమోదు చేసుకోలేదని డేటా వెల్లడిస్తోంది, దీనితో జి ఆర్ ఎస్ కే వారి గా లక్ష్యంగా చేసుకున్న రిజిస్ట్రేషన్ కార్యక్రమం జరుగుతోందన్నారు. ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి, క్షేత్రస్థాయి అధికారులు వ్యక్తిగత ఫాలోఅప్‌లను నిర్వహిస్తున్నారు, అయితే శాఖమారుమూలప్రాంతాలలో ఉన్నవారికి లేదా ఓటీపీలను పంచుకోవడానికి వెనుకాడే వారికి యఎంఎస్ ఆధారిత స్వీయ రిజిస్ట్రేషన్ లింక్‌ను ప్రారంభించిందన్నారు. రైతు రిజిస్ట్రీ కింద రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని గుర్తించారు గ్రామాల వారీగా జాబితాలు ఆర్ ఎస్ కే ల్లోఅందుబాటులో ఉన్నవి సంబంధిత రైతులను వ్యక్తిగతంగా సంప్రదించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేయాలని క్షేత్రస్థాయి ఉద్యోగులకు సూచించడమైనదన్నారు. రైతులందరు ఆర్ ఎస్ కే వారి సహకరించి యూనిక్ ఐడి ని పొదవాసిందిగా కోర్ధమనండి. రాష్ట్ర ప్రభుత్వం రైతు యాప్ ని కూడా రైతు లందరికి అందుబాటులోకి తేవడం జరిహింది దీని ద్వారా వ్యవసాయ అనుభందం రంగాల సేవలు మరింత సులభంగా తరం చేపైనది పంటలకు సంబంధించిన ముందస్తు సమాచారం మార్కెట్ వివరాలు వాతావరణం వివరాలు ప్రభుత్వ పథకల వివరాలు అని పొందుపార్చ డమైనది. రైతులు ఏఏ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవలను. అదేవిధంగా ఉబేరిజషన్ అనే యాప్, కూడా అందుబాటులోకి తేవడమైనది ఇ దులో సమీపములోని అన్నీ రకాల పనిముట్లు కలిగిన బాడుగకు ఇచ్చే వారి వివరాలు మరియు ధరలు మరియు డ్రోన్ వివరాలు పొందు పార్చడమని, అన్నీ యాప్‌లని రైతులు ఆర్ ఎస్ కే సిబ్బందిని ద్వారా తెలుసుకొని వాడకం ప్రారంభించాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.

# విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన ర్యాలీ



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న

**అమడగూరు, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

అమడగూరు జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది గురువారం విద్యార్థులకు డ్రగ్స్, మత్తు పదార్థాలపై అవగాహన కల్పించేందుకు పాఠశాల నుండి బస్టాండు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ గోపాలకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్ఐ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలన్నారు. డాక్టర్లుగా, ఇంజనీర్లుగా సాఫ్ట్‌వేర్లుగా, ఎస్ఐలుగా పైలట్లుగా చూడాలని మీపై తల్లిదండ్రులు ఎంతో నమ్మకం పెట్టుకున్నారని అలాంటి నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా డ్రగ్స్, మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచి భవిష్యత్తు ఉండే విధంగా బాగా చదువుకొని మీ గురువులకు, తల్లిదండ్రులకు, మీ ఊరికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఇటీవల మన జిల్లాలో బాగా చదివిన ర్యాంకర్ స్టూడెంట్ మత్తుకు బానిసై పలు కేసుల్లో ఇరుక్కుని తన జీవితాన్ని నాశనం చేసుకున్నాడని కొన్ని మార్పుల వల్ల ప్రస్తుతం ఇప్పుడిప్పుడే కోలుకుని దారిలో పడ్డాడని మీరు కూడా అలాంటి వాటికి చోటు ఇవ్వకుండా బానిసలు కాకుండా మంచి స్నేహితులతో సంబంధాలు పెట్టుకుని చదువులో గాని ఆటల పోటీల్లో గాని ఒకరికొకరు ప్రోత్సహించుకుంటూ మీ జీవితంలో మంచి భవిష్యత్తును ఎంచుకోవాలన్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తూ అన్ని వసతులు కల్పిస్తున్న ప్రస్తుత కాలంలో మీరు వాటన్నింటినీ గమనించి మీ చదివే ముఖ్యంగా బాగా చదివి మంచి మంచి ఉద్యోగాలు పొందాలని ఎస్ఐ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జిలాన్‌బాష, ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి, ఉపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి, వేమనారాయణ, శివశంకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 19-02-2026 PM 10:23 Page 1



## 23, 24 తేదీల్లో జిల్లా కలెక్టరేట్‌వద్ద 30 గంటల నిరవధిక దీక్షలు

### -పోస్టర్ల విడుదలలో కౌలు రైతు సంఘం నాయకులు



పోస్టర్లను విడుదల చేస్తున్న కౌలు రైతు సంఘం నాయకులు, కౌలు రైతులు

**ఉరవకొండ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

సీసీఆర్ కార్డులు వచ్చిన కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ 20వేలు వెంటనే ఇవ్వాలని, కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి అన్నదాత సుఖీభవ, పంట రుణాలు, నష్టపరిహారాలు, బీమా వెంటనే ఇవ్వాలన్న డిమాండ్‌తో ఈనెల 23, 24 తేదీల్లో జిల్లా కలెక్టర్ ఆఫీసువద్ద జరిగే 30 గంటల నిరవధిక దీక్షల్లో కౌలు రైతులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎ.రంగారెడ్డి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పెద్దముష్టూరు వెంకటేశులు పిలుపునిచ్చారు. పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంవద్ద గురువారం 30 గంటల నిరవధిక దీక్షల పోస్టర్లను రైతు, కౌలు రైతు సంఘం నాయకులతో కలసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన దుర్మార్గమైన చట్టాన్ని కౌలురైతుల సంక్షేమంకోసం మారుస్తామని చెప్పుకొచ్చిన కూటమి ప్రభుత్వ పెద్దలు అధికారంలోకి వచ్చాక పట్టించుకోవడం లేదన్నారు. భూస్వాములు, భూమి యజమానులకు మాత్రం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ సాయం రెండు విడుతలు 14,000 రూపాయలు వారి ఖాతాల్లో వేసిందని మిగతా 6,000 రూపాయలు ఈనెలలో వేస్తామన్నారన్నారు. కౌలు రైతులకు మాత్రం ఒకేసారి 20,000 రూపాయలు ఖాతాల్లో జమ చేస్తామని చెప్పారుగాని ఇంతవరకు వేయలేదన్నారు. వ్యవసాయం చేసే కౌలు రైతులకు పెట్టుబడి సాయం అందించాల్సిందిపోయి భూమి యజమానులకు, భూస్వాములకే అన్నదాత సుఖీభవ సాయం అందిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బి.జ్ఞానమూర్తి, జి.శీనప్ప, కె.సిద్దప్ప, కౌలు రైతు సంఘం నాయకులు సుంకన్న, పొట్టిపాడు రామాంజినేయులు, వెంకట్రాములు, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శివాలయ నిర్మాణానికి స్థలం విరాళం

**రామగిరి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**



స్థలం విరాళంగా ఇస్తున్న శేషం పల్లి ఉప్పరలక్ష్మిమ్మ

మండలంలోని శేషంపల్లి గ్రామంలో శివాలయ నిర్మాణం కోసం 15 సెంట్ల స్థలాన్ని గ్రామానికి చెందిన శ్రీ.శే.ఉప్పర వెంకటరాముడు భార్య ఉప్పర లక్ష్మమ్మ గురువారం విరాళంగా అందజేశారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో భూమికి సంబంధించిన రికార్డులను అందించారు. శివాలయ నిర్మాణం కోసం 15 సెంట్లు స్థలాన్ని ఇవ్వడంతో గ్రామస్తులు ఆమెను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బ్రహ్మయ్య, మ ఉత్యాలప్ప, అక్కులప్ప, లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నీటి రంగులతో వేసిన ఛత్రపతి శివాజీ చిత్రపటానికి ఘన నివాళులు

**రామగిరి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**



నీటి రంగులతో చిత్రీకరించిన శివాజీ చిత్రపటం

మండలంలోని పేరూరులో గల మహాత్మాజ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలలో గురువారం మరాఠ సామ్రాజ్య యోధుడు శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆ పాఠశాల చిత్రకళ ఉపాధ్యాయుడు శ్రీరాములు శివాజీ చిత్రాన్ని ఆయన పౌరుషాన్ని గుర్తుగా చిత్రీకరించడంతో ఆకర్షణగా నిలిచింది. ఈ చిత్రాన్ని పాఠశాలలోనే విద్యార్థులు తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శివాజీ వీరోచిత పోరాటాలు, ఆయన చరిత్ర గురించి తెలియజేశారు.

## భక్తుల కోలాహలం మధ్య సిద్ధేశ్వర స్వామి చిన్న రథోత్సవ వేడుకలు

**అమరాపురం ఫిబ్రవరి 19ప్రభాతవార్త**



రథంగా హోమం దృశ్యం



చిన్న రథోత్సవ వేడుకల దృశ్యం

మండల పరిధిలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హేంజేరుసిద్దేశ్వర స్వామి శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం చిన్న రథోత్సవ వేడుకలను భక్తుల కోలాహలం మధ్య వైభవంగా నిర్వహించారు. దేవదాయ శాఖ ఈవో నరసింహారాజు, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కరేగౌడ్ , నూతన చిన్న రథోత్సవ నిర్మాణదాత కర్ణాటక రాష్ట్రం దొడ్డ వాలికుంటే గ్రామానికి చెందిన బిఈ బిస్కమ్ నిర్దేశకులు హెచ్‌ఓ శ్రీరామేగౌడ్, సిద్దయ్య గౌడ్ కుటుంబ సభ్యులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో స్వామివారి మూల విగ్రహానికి విశేష పూజల అనంతరం ఉత్సవ మూర్తిని మేళ తాళాల మధ్య ఊరేగింపుగా చిన్న రథోత్సవము వరకు తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మరియు పురోహితులు రథాంగ హోమాన్ని నిర్వహించి స్వామివారి ఉత్సవమూర్తిని పూలతో అలంకరణ చేసిన చిన్న రథోత్సవంలో ఉంచారు. భక్తులు శివనామస్మరణ చేస్తూ చిన్న రథోత్సవాన్ని పాదుగట్ట దాకా లాగారు. భక్తులు మొక్కుబడిగా అరటిపండ్లు బెల్లం బొరుగులను రథానికి విసిరి మొక్కుబడి తీర్చుకున్నారు. చిన్న రథోత్సవ వేడుకల్లో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు తదితర ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొని మానవాకృతిలో దర్శనమిచ్చే ఈశ్వరుని దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని చిన్న రథోత్సవ వేడుకలను విజయవంతంచేశారు. ఈ కార్యక్రమంలో మడకశిర సిఐ సుబ్రహ్మణ్యం, అమరాపురం ఎస్సై వలిభాష, ఆగలి మడకశిర గుడిబండ ఎస్సైలు మరియు ఏఎస్ఐలు రామాంజనేయులు తమ సిబ్బందితో పాల్గొని గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుమార్ స్వామి, కృష్ణమూర్తి, ఓంకార్ స్వామి, ప్రకాష్ విజయ్ గౌడ్, తదితరులు ల్గొన్నారు. విచ్చేసిన ప్రముఖులకు దేవాదాయశాఖ మరియు ఆలయ కమిటీ వారిచే సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## ఎన్నికల హామీనిలబెట్టుకున్న మంత్రిసత్యకుమార్

### కదిరిగేటు నిర్వాసితులకు10.74కోట్లు చెల్లింపు

**ధర్మవరంటౌన్ , ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**



నిర్వాసితులతో కలిసి మాట్లాడుతున్న నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ హరీశ్ బాబు

పట్టణంలోని కదిరిగేటు నిర్వాసితులకు ఎన్నికలలో ఇచ్చిన హామీని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ నిలబెట్టుకున్నట్లు నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ హరీశ్ బాబు తెలిపారు. ఈ మేరకు కదిరిగేటు ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్వాసితులకు రూ.10.74కోట్లు చెల్లించి నిలబెట్టుకున్నారన్నారు. ధర్మవరం అభివృద్ధికి అత్యంత కీలకమైన కదిరిగేటు ఫ్లైఓవర్ నిర్మాణం గతంలో జరిగిన నిర్లక్ష్యపాలన కారణంగా నిలిచిపోయిందని, ముఖ్యంగా వైఎస్ఆర్‌పార్టీ పాలకులనిర్లక్ష్యంతో నిర్మాణపనులు తీవ్రంగా ఆలస్యమయ్యాయని ఆయనవిమర్శించారు. ఈపరిస్థితిని పూర్తిగామార్చేందుకు మంత్రి సత్యకుమార్యాదవ్ కట్టుబడిఉన్నారని స్పష్టంచేశారన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలసమయంలో ఫ్లైఓవర్‌నిర్మాణానికి సంబంధించి నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేస్తానని మంత్రి ప్రజలకు హామీని ఇచ్చారన్నారు. ధర్మవరం ప్రజల సంక్షేమం, మౌళిక సదుపాయాల అభివృద్ధిపట్ల మంత్రి సత్యకుమార్యాదవ్ చూపుతున్న నిబద్ధత ప్రజలకు నమ్మకం కల్గిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి ఓబుళేశు, నాయకులు సోమ్లానాయక్, బాస్కరెడ్డి, పాల్గొన్నారు.

## 21న మడకశిరకు నియోజకవర్గ కుంచిటిగ వక్కలిగలు తరలిరండి

### కుంచిటిగ వక్కలిగ సంఘం గౌరవ అధ్యక్షులు హాలుకూరు కాంతరాజు

**అమరాపురం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**



హాలుకూరు కాంతరాజు దృశ్యం

మడకశిర నియోజకవర్గంలోని కుంచిటిగ వక్కలిగ కుల బాంధవులు ఈనెల 21వ తేదీన మడకశిర లోని బేగార్లపల్లి క్రాస్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణమండపం వద్ద సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు మడకశిర నియోజకవర్గకుంచిటిగ వక్కలిగ సంఘం మాజీ గౌరవ అధ్యక్షులు హాలుకూరుకాంతరాజు పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో ప్రస్తుతం ఉన్న కుంచిటీగ వక్కలిగ సంఘం కార్యవర్గ కాల పరిమితి ముగిసినందున నియోజకవర్గం లో కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకొనుటకు చర్చించబడునని, అందుకుగాను మడకశిర నియోజకవర్గంలో ఉన్నటువంటికుంచిటిగ వక్కలిగ కుల బాంధవులందరూ తప్పకుండా హాజరు కావలసిందిగా అయనపేర్కొన్నారు. నియోజకవర్గంలో అత్యధిక జనాభా కలిగిన వక్కలిగ సమాజం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ చుట్టూ ఉన్న కర్ణాటక ప్రాంతానికి చెందిన దాదాపు 13 నియోజకవర్గాల్లో ఎక్కడలేని విధంగా మడకశిర నియోజకవర్గంలో అత్యధికంగా కుంచిటిగ వక్కలిగ సమాజం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. బెంగళూరులో ఉపాధి పనులు చేసుకుంటూ మా కులానికి చెందిన యువకులు మడకశిరలో విద్యతోపాటు వైద్య సేవలను మా సమాజ యువతీ యువకులకుఅందించాలనే లక్ష్యంతో ఎంతో కృషిచేశారని బెంగళూరు యువతను అభినందించారు. బేగార్లపల్లి క్రాస్‌వద్ద నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణమండపం మడకశిర కుంచిటిగసమాజం అభివృద్ధి మనధ్యేయమన్నారు. భవిష్యత్తులోమా సమాజ పిల్లలకు చేపట్టాల్సిన అంశాల గురించి చర్చించడంతోపాటు నూతన సంఘం కార్యవర్గ ఏర్పాటుపై చర్చించడం జరుగుతుందని అత్యధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## వక్కలిగల సమావేశాన్ని విజయవంతం చేయండి

### వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ

**గుడిబండ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**



వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ

మడకశిర పట్టణ సమీపంలోని బేగార్లపల్లి క్రాస్ వద్ద జరిగే కుంచిటి వక్కలిగ కులస్తుల సమావేశాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ మడకశిర నియోజకవర్గం వక్కలిగసంఘం కమిటీ పదవీకాలం జనవరి24వతేదితో ముగిసిపోయి నందున కొత్త కమిటీని ఎన్నుకోవడం కోసం ఈ నెల 21వ తేది శనివారం నాడు నూతన కమిటీ ఎన్నిక కోసం బేగార్లపల్లి క్రాస్‌లో ఉన్న వక్కలిగ భవనంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని కావున నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న కుంచిటి వక్కలిగ కులాభాందవులందరూ ఈ సమావేశంలో పాల్గొని నూతన కమిటీ ఏర్పాటుకు సహకరించాలని కోరారు.

## ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**రొళ్ల ఫిబ్రవరి19(ప్రభాతవార్త):**



కేక్ కట్ చేసి విద్యార్థికి తినిపిస్తున్న ఎస్ఐ గౌతమి

మండల కేంద్రంలో మరాఠా సామ్రాజ్య వీరుడు ఛత్రపతి శివాజీ మహరాజ్ 398వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీ పాఠశాల, ప్రైవేట్ లక్ష్మీవిద్యాన్ కేతన్ పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహిం చారు. బస్టాండ్ కూడలిలో స్థానిక ఎస్సై గౌతమి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ..1630, ఫిబ్రవరి 19న శివాజీ జన్మించారనీ మొఘలుల బారి నుంచి మరాఠా సామ్రాజ్యాన్ని కాపాడటంలో శివాజీ మహరాజ్ విజయాన్ని సాధించారన్నారు. ఔరంగజేబును ముప్పతిప్పలు పెట్టి..తన చివరి శ్వాసవరకూ మొఘల్ సైన్యాలను తరిమికొట్టారన్నారు. ఆయన ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పట్టాభిరామ్, వెంకటేష్ స్వామి, మడకశిర నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త రంగస్వామి, ఉపాధ్యక్షుడు ఉదయ్ కుమార్, నెట్ సెంటర్ విశ్వనాథ్, పోస్ట్ మెన్ రాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వశాంతి కోసం పాదయాత్ర

**గుత్తి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

విశ్వశాంతిని ఆకాంక్షిస్తూ గురువారం గద్దెరాళ్ల తిమ్మప్పస్వామి ఆలయం నుండి కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సుధీంద్రనాథ్ మాట్లాడుతూ తెలుగు పరాభవ నామ సంవత్సరంలో వర్షాలు బాగా కురవాలని, పంటలు పండి ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



పాదయాత్ర చేస్తున్న దృశ్యం

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు...

- రాత్రి వేళల్లో గస్తీలు పెంచి చోరీలకి అడ్డుకట్ట వేయండి
- విధి నిర్వహణలో క్రమశిక్షణ నిబద్ధతతో ఉండాలి
- కొత్తచెరువు ఆఫ్ గ్రేడ్ సర్కిల్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ తనిఖీ

**కొత్తచెరువు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**



కొత్తచెరువు అప్ గ్రేడ్ సర్కిల్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్



చోరీకి గురైన ద్విచక్ర వాహనాలను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో వాటికి విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ పేర్కొన్నారు శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు అప్ గ్రేడ్ సర్కిల్ పోలీస్ స్టేషన్ ను గురువారం ఆకస్మికంగా జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు తనిఖీ సందర్భంగా స్టేషన్‌లోని రిజిష్టర్లు, కేసు రికార్డులు, అలాగే పెండింగ్‌లో ఉన్న కేసుల స్థితి, దర్యాప్తు పురోగతిని, స్టేషన్ పరిధిలో నేరాల యొక్క పరిస్థితులను తెలుసుకున్నారు. ప్రతి కేసుదర్యాప్తు చట్టబద్ధమైన విధానంలో, సాక్ష్యాధారాల ఆధారంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అలాగే, స్టేషన్ కు వచ్చే ప్రజల పట్ల మర్యాద పూర్వకంగా వ్యవహరిస్తూ వారి ఫిర్యాదులను సీరియస్‌గా తీసుకొని, చిన్న విషయాన్నీ కూడా నిర్లక్ష్యం చేయకుండా తక్షణ స్పందన ఇవ్వాలని, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, పేకాట, మట్కా, గంజాయి వంటి వాటిపై దృష్టి సారించడంతో పాటు, రాత్రి వేళల్లో గస్తీలు పెంచి చోరీలకు అడ్డుకట్ట వేయాలన్నారు. అక్రమాలు, అవినీతి వంటి చర్యలకు ఏమాత్రం తావుఇవ్వకూడదని, ప్రజలకు ఇబ్బంది కలిగేలా ఎవరైనా సిబ్బంది వ్యవహరిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్టేషన్ పరిధిలోచట్టం, శాంతిభద్రత పరిరక్షణలో ఎల్లప్పుడూ ప్రజలతో సమన్వయం కొనసాగించాలని ప్రజల విశ్వాసమే పోలీసులకు నిజమైన బలం" అని ఎస్పీ గారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు స్టేషన్ ప్రాంగణం, లాకప్ గది, కంప్యూటర్ రూమ్, వాహన పార్కింగ్ స్థలం , పట్టుబడిన ద్విచక్ర వాహనాలు వంటి విభాగాలను కూడా పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు. తనిఖీ అనంతరం పుట్టపర్తిరూరల్ సర్కిల్‌కార్యాలయాన్ని పరిశీలించారు. స్టేషన్ సిబ్బందితో సమావేశమై విధి నిర్వాహణలో క్రమశిక్షణ, నిబద్ధత ప్రాముఖ్యతపై దృష్టి సారించాలని, మీ సమస్యలు ఏమున్న తన దృష్టికి తీసుకురావాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ మారుతి శంకర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పెనుకొండలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి

**పెనుకొండ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:**



ఛత్రపతి శివాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

పెనుకొండ పట్టణంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ , రాష్ట్రీయ స్వయం సేవక్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 397 వ జయంతిని పెనుకొండ నందు ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంప్రాంగణంలో ఛత్రపతిశివాజీ చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఆయన హిందూ ధర్మం కోసం చేసిన సేవలను ప్రతి ఒక్కరు పునస్మరణ చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శివాజీ దేశానికి రెండు గొప్ప సేవలు అందించారు. గోవధ యధేచ్ఛగా జరుగుతున్న రోజుల్లో, గోవులను రక్షించడాన్ని జీవన కర్తవ్యంగా పెట్టుకుని గోవులను గోవులను కాపాడిన మహనీయుడు శివాజీ అన్నారు. స్త్రీల రచ్చని దేంగా పని చేశారని కనపడిన ప్రతీ స్త్రీనీ అమ్మవారిగా చూసి పసుపు, కుంకుమ, గాజులు ఇచ్చి, నమస్కరించినటువంటి ఘనత శివాజి మహరాజ్‌దే అన్నారు. శివాజీ సనాతన ధర్మాన్ని నిలబెట్టడానికి కోటలు నిర్మించి, హైందవ సామ్రాజ్య ఏర్పాటుకి ఆయనకు కార్యసిద్ధి కొరకు శక్తి యొక్క అండ, అంటే అమ్మవారి అండ కావలసివచ్చింది. యుద్ధ సమయములో అకస్మాత్తుగా వెళ్లి ధ్యానంలో కూర్చుంటున్నారు, అసలు బయటికి రావట్లేద"ని మంత్రులు, సేనాధిపతులు హడిలిపోయారని భ్రమరాంబికా అమ్మవారిని ధ్యానం చేస్తూ శివాజీ మహారాజ్ కూర్చుంటే, అమ్మవారు ప్రత్యక్షమై, "నీకు నేను ఒక ఖడ్గాన్ని బహుకరిస్తున్నాను. ఇది నువ్వు పట్టుకున్నంత కాలం ఇక యుద్ధంలో నీకు ఎదురు లేదు, ఈ ఖడ్గాన్ని పట్టుకుని హైందవ సామ్రాజ్యాన్ని స్థాపించ"మని కటాక్షించింది. ఆ భవానీ ఖడ్గాన్ని చేత పట్టుకునే శివాజీ హైందవ సామ్రాజ్యాన్ని స్థాపించారు. ఇప్పటికీ శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవాలయంలోకి వెళ్ళినప్పుడు, ఎడమ పక్కగా వెడుతూ దర్శనానికి కుడి పక్కకి తిరగవలసిన చోట తిరగకుండా మెట్లుఎక్కితే వీర శైవ మఠం కనబడుతుంది. ఆ మఠం మెట్ల మీద నిలబడి చూస్తే ఎన్నో చమత్కారములు కనబడతాయి. అక్కడే కిందకి దిగి కుడి పక్కకి తిరిగితే, శివాజీ మహారాజ్ మోకాలు మీద కూర్చుంటే భ్రమరాంబ అమ్మవారు ఆయనికి ఖడ్గాన్ని బహుకరిస్తున్న సన్నివేశం చెక్కబడిన శిల్పము కనిపిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రకండ సభ్యులు, బజరంగ్దళ్ సభ్యులు, రాష్ట్రీయ స్వయంసేవక్ సభ్యులు పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్ష కోసం అనుమతి కోరిన అంగన్వాడి యూనియన్ నాయకుడు

**మడకశిర టౌన్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**



సిడిపిఓకు వినతి పత్రం అందజేస్తున్న అంగన్వాడీ యూనియన్ నాయకురాలు

అంగన్వాడి కార్యకర్తలు తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టనున్న రిలే నిరాహార దీక్ష కోసం అనుమతి ఇవ్వాలని సిడిపిఓ నాగమల్లేశ్వరిని యూనియన్ నాయకురాలు కోరారు. గురువారం పట్టణంలోని సిడిపిఓ కార్యాలయంలో సిడిపిఓ ను యూనియన్ నాయకులు జిల్లా కార్యదర్శి శ్రీదేవి, జిల్లా కమిటీ నాయకులు ఉషారాణి, పద్మావతి తదితరులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈనెల 24, 25వ తేదీన చేపట్టి ఉన్న రిలే నిరాహార దీక్షకు వారు అనుమతి కోరారు. ముఖ్యంగా అంగన్వాడీ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకోరావడానికి అంగన్వాడి కార్యకర్తలు పోరుబాట పట్టారు. ప్రధానంగా కనీస వేతనం 26,000 ఇవ్వాలని 1,810 మినీ వర్కర్ల విద్యార్హత సడలించి వారికి పదోన్నతి కల్పించాలని, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను తమకు అందజేయాలని ఒకవేళ అందజేయకపోతే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి తమకు వేతనం ఇవ్వాలి అని వారు డిమాండ్ చేస్తున్నారు. ఖాళీగా ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులను భర్తీ చేయాలని తదితర డిమాండ్లతో ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకో రావడానికి చేస్తున్న రిలే నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వాలని వారు కోరడం జరిగింది.

## నేటి నుంచి నింబగల్లులో గురు సిద్ధావధూతల ఉత్సవాలు

### -22న సాయంత్రం మహారథోత్సవం, రాత్రి లంకాదహనం







గురు సిద్ధావధూతల మూలవిరాట్ , భగళాముఖి అమ్మవారి మూలవిరాట్ , గురుసిద్ధప్ప స్వామి

**ఉరవకొండ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నింబగల్లు గ్రామంలో వెలసిన గురుసిద్ధావధూతల ఉత్సవాలు స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం పాల్గుణ శుక్ల చవితి ఈనెల 20వ తేదీ శుక్రవారం నుండి వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఉదయం బిక్షాటన కార్యక్రమం గురు సిద్దప్ప స్వామి ఆధ్వర్యంలో జరుగనుంది. 21న పంచమి శనివారం రాత్రి 7 గంటలకు గురు అంజనదాసులవారి చిత్రపటమును లత్తవరం శ్రీరామదాసు కుమారుడు క్రిష్ణయ్య ఇంటినుండి మఠము వరకు ఊరేగింపు కొనసాగుతుంది. అదేరోజు రాత్రి జెండా ప్రతిష్టాపన అనంతరం భగళాముఖి అమ్మవారి పూజ, అన్నదానం అనంతరం నంది కోలాటాలతో ఖడ్గములు చెప్పుకొంటూ గంగపూజచేసి గంగాజలాన్ని తీసుకురావడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలూరు గురు సిద్దేశ్వరస్వామివారి జీవ సమాధి నుండి తీర్థమును జెట్టి రామాంజినేయులు కుమారుడు బసప్ప ఇంటి నుంచి తెచ్చి తెల్లవారుజామున బలి అన్నం వేసిన అనంతరం ఉత్సవం జరిపి, కార్ణీకం (భవిష్యవాణి) చెప్పడం జరుగుతుందన్నారు. 22న ఆదివారం భగళాముఖి అమ్మవారికి పూజలు చేసిన అనంతరం సాయంత్రం 4:15 గంటలకు మహారథోత్సవం, రాత్రి లంకాదహన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

## పర్యావరణంతోనే జీవకోటికి మనుగడ.పి ఎన్ పి, ఇన్ఫోసిస్ మండల బ్లాక్ ఇన్చార్జ్ గవ్వల మధు

**కనగానపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**



మొక్కలు నాటుతున్న మండల బ్లాక్ ఇంచార్జ్ గవ్వల మధు,గ్రామస్తులు

మండల పరిధిలోని మామిళ్ళపల్లి లోని మండల ప్రాథమిక పాఠశాల నందు గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ 399 జయంతి సందర్భంగా పిఎన్పి ఇన్ఫోసిస్ మండల బ్లాక్ ఇన్చార్జ్ గవ్వల మధు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గవ్వల మధు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందూ ధర్మాన్ని ప్రపంచ స్థాయిలో చాటిన గొప్ప మహనీయుడని అన్నారు. అలాగే విద్యార్థులు ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని తద్వారా పర్యావరణ కాలుష్యం కాకుండా వర్షాలు సకాలంలో కురుస్తాయన్నారు. చెట్లు ఉంటే జీవకోటికి ప్రాణాధారమని ప్రతి ఒక్కరూ చెట్లు నాటడం అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ హెచ్ఎం వేమారెడ్డి, గ్రామస్తులు సంజీవరెడ్డి, నరేందర్ రెడ్డి, రాజప్ప, పిఎన్పి ఎంప్లాయ్ బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అక్షర ఆంధ్ర కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపిడిఓ ఎంఈఓ



అక్షర ఆంధ్ర కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎంపిడిఓ, ఎంఈఓ

**అగళి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

మండల పరిధి లోని నర్సాంబుది గ్రామంలో ఉన్న అక్షర ఆంధ్ర కేంద్రాన్ని ఎంపిడిఓ గంగాధర్, ఎంఈఓ విజయ్‌కుమార్‌రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముఖ్యమైన విషయాలను వారికి తెలియజేశారు.

## మీరు మాకు సహకారం ఇస్తేనే...మీకు మా సహకారం

- గోరంట్ల బ్యాంకు ముందు...8 సొసైటీలకు చెందిన సిబ్బంది ఆందోళన - ఈనెల 27న గుంటూరులో రాష్ట్రస్థాయి ఆందోళనకు పిలుపు - గోరంట్ల నిరసన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు.



బ్యాంకు ముందు నిరసన తెలియజేస్తున్న సిబ్బంది

**గోరంట్ల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త**

వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం రైతుల ఆర్థిక స్థితిగతుల పెంపుదల కోసం రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రైతు సహకార సొసైటీలను ఏర్పాటు చేశారని ప్రభుత్వ లక్ష్యాన్ని అమలుపరుస్తూ నిరంతరం సేవ చేస్తున్న సిబ్బందికి మాత్రం న్యాయమైన కోరికలను ప్రభుత్వం తీర్చలేక పోతోందని ఆ కోర్కెల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు తెలిపారు. రాష్ట్ర యూనియన్ పిలుపుమేరకు చేపడుతున్న ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా గురువారం గోరంట్ల పట్టణంలోని ఏడిసిసి బ్యాంకు ముందు 8 సొసైటీలకు చెందిన సిబ్బందితో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారి డిమాండ్లను వ్యక్తపరుస్తూ జీవో నెంబర్ 35ను వెంటనే అమలు పరచాలని, ఉద్యోగులకు ప్రొసీడింగ్ ఇవ్వాలని, 5 ఏళ్లకు ఒకసారి వేతన సవరణ చేయాలని, మధ్యంతర భృతి కల్పించాలని, గ్రాడ్యువీటి చట్టాన్ని అమలుచేసి, చట్టపరంగా బిల్లులు చెల్లించాలని, 62 ఏళ్లకు రిటైర్మెంట్ అమలు చేయాలని ఇలా అనేక సమస్యలపై న్యాయ పోరాటం చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు తెలిపారు. గోరంట్ల ఏడిసిసి బ్యాంకు ముందు గోరంట్ల, గౌనివారిపల్లి, వానవోలు, పాలసముద్రం, బూదిలి, కోడూరు, సోమగట్ట, పెడబల్లి సొసైటీలకు చెందిన అనేక మంది సిబ్బంది ఈ ఆందోళన కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్వర్, కృష్ణారెడ్డి, సాయి, శంకర్, చెన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

09ATP27_09ATP27.qxd 19-02-2026 PM 10:24 Page 1



# జిల్లాస్థాయి ఖోఖో పోటీల నిర్వహణకు లయన్స్ క్లబ్ తోడ్పాటు

### -పోటీల కన్వీనర్ మారుతీప్రసాద్‌కు రూ.5,000 అందజేత

ఉరవకొండ, జనవరి 19 ప్రభాతవార్త




పీడీ మారుతీప్రసాద్‌కు నగదును అందిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

ఉరవకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో జరిగే జిల్లాస్థాయి ఖోఖో పోటీల నిర్వహణకు ఉరవకొండ లయన్స్ క్లబ్ తోడ్పాటు అందించింది. స్థానిక లయన్స్ క్లబ్ స్టడీ, యోగా కేంద్రంలో గురువారం జరిగిన కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు బి.లక్ష్మినారాయణ, రీజినల్ ఛైర్మెన్ టి.గణేష్‌బాబు ఇతర బాధ్యులు పోటీల కన్వీనర్, పీడీ మారుతీప్రసాద్‌కు 5,000 రూపాయలు నగదును అందజేశారు. క్రీడల అభివృద్ధికి క్రీడాకారులను ప్రోత్సహించడానికి లయన్స్ క్లబ్ ఎప్పుడూ ముందుంటుందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఎం.సి.నాగభూషణ, బి.తిప్పయ్య, షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఉచిత కంటి పరీక్షల శిబిరం

### -54 మంది విద్యార్థులు, కళాశాల సిబ్బందికి కంటి పరీక్షలు

ఉరవకొండ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో జరిగిన ఉచిత కంటి పరీక్షల శిబిరం



విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో ఆప్టోమెట్రిస్ట్ బి.కిషోర్, అరోగ్య కార్యకర్త నిమ్మల వెంకటేష్ బృందం 54 మంది విద్యార్థులు, కళాశాల సిబ్బందికి కంటి పరీక్షలు నిర్వహించారు. దృష్టి లోపం ఉన్న వారిని గుర్తించి సూచనలు అందించారు. నాణ్యమైన కళ్ళజోళ్లను వినియోగించాలని, కంటి ఆరోగ్యంపట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రిన్సిపాల్ కె.అశ్రిఫ్ అలీ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంవల్ల వారి విద్యా సామర్థ్యం మెరుగుపడుతుందన్న ఉద్దేశంతో ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో విద్యార్థుల ఆరోగ్యంను దృష్టిలో పెట్టుకొని మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.వెంకటేష్‌నాయక్, కెమిస్ట్రీ అధ్యాపకులు పి.సుబ్బరాయుడు, బోధన, బేధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# జీసస్ విజన్ ఫాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

### -అధ్యక్షులుగా జాషువా ఆనంద్, ఉపాధ్యక్షులుగా లేపాక్షి



ఫాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ బాధ్యులు

ఉరవకొండ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

పట్టణంలోని 3వ వార్డులోగల ఏఎంజీ 777 చర్చిలో గురువా రం జీసస్ విజన్ ఫాస్టర్స్ ఫెలోషిప్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటైంది. అసోసియేషన్ అధ్యక్షులుగా జాషువా ఆనంద్, ఉపాధ్యక్షులుగా లేపాక్షి, కార్యదర్శిగా జీవరత్నం, సహాయ కార్యదర్శిగా తిమోతి, కోశాధికారిగా డేనియల్ ఎన్నికయ్యారు. వీరితోపాటు ప్రసాద్, ఎం.ఎం.రాజేష్, బి.రాజేష్, హేబెల్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ బాధ్యులు మాట్లాడుతూ క్రైస్తవుల యొక్క ఐక్యతకై పాడుపడుతామని పేర్కొన్నారు. నూతన కార్యవర్గం ఏర్పాటు కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఫాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దైవజనులు యేషయ్య, ఉపాధ్యక్షులు అనీల్, కార్యదర్శి వరప్రసాద్, సహాయ కార్యదర్శి కొరియన్ డానియల్ తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ గొప్ప పరాక్రమశాలి, దేశభక్తుడు

### -ఆరె కటిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి



ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూజలుచేసి నివాళులర్పిస్తున్న ఆరె కటిక సంక్షేమ సంఘం బాధ్యులు

ఉరవకొండ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

మరాఠా సామ్రాజ్యాధీశులు ఛత్రపతి శివాజీ మహారాజ్ గొప్ప పరాక్రమశాలి, దేశ భక్తులని పలు వురు కొనియాడారు. ఆరె కటిక సంక్షేమ సంఘం గురువారం ఉరవకొండ పట్టణం లో ఛత్రపతి శివాజీ జయంతిను ఘనంగా నిర్వహించింది. స్థానిక గుంతకల్లు రోడ్డులో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలవేసి పూజలుచేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ 1630 ఫిబ్రవరి 19న పూణే జిల్లాలోని జున్నార్ పట్టణం దగ్గర శివనేరి కోటలో షాహాజీ, జిజియాబాయి దంపతులకు జన్మించారన్నారు. శివాజీ స్త్రీలపట్ల గౌరవం, పరమత సహనం, ఇతిహాసాలను తన తల్లి జిజియాబాయివద్ద నేర్చుకున్నారన్నారు. యుద్ధ తంత్రాలలో నిష్ణాతుడైన శివాజీ మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పారన్నారు. శివాజీ మహారాజు భక్తిని మెచ్చిన భ్రమరాంబ (భవాని) అమ్మవారు శ్రీశైల క్షేత్రంలో స్వయంగా ఖడ్గాన్ని ప్రసాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆరె కటిక సంక్షేమ సంఘం బాధ్యులు క్రిష్ణాజీరావు, రాజారావు, నరసింగరావు, చంద్రశేఖర్, ప్రభాకర్‌రావు, శేఖర్‌రావు, రవిరావు, సాయికిరణ్, సాయికుమార్, మహేష్‌రావు, ఎర్రిస్వామి, రాఘవేంద్ర, యు ట్యూబర్ వీరా, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తికోసం దంపతులపై దాడి

గుత్తి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



గాయపడిన వీరచంద్ర

ఆస్తికోసం సమీప బంధువులే తమ బంధువులపై దాడికి పాల్పడిన సంఘటన గుత్తిలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గుత్తి ఆర్ఎస్‌కు చెందిన పకీరప్ప, వీరచంద్ర ఇరువురు సోదరులు. వీరిలో వీరచంద్ర గతంలోనే మృతి చెందాడు. ఈనెల 8న పకీరప్ప గుండెపోటుతో మృతి చెందాడు. అతని అంత్యక్రియలను వీరచంద్ర కుమార్తె రజిత ఆమె భర్త మున్సిపల్ జెసిబి డ్రైవర్ చంద్రలు నిర్వహించారు. పకీరప్పకు వారసులు లేకపోవడంతో ఉన్న ఆస్తి రజిత దంపతులకే దక్కుతుందని భావించిన బంధువులు వారిపై దాడికి పాల్పడ్డారు. రాత్రి కోళ్ల ఫారంలో నివాసం ఉంటున్న వారిపై అగంతకులు కర్రలతో విచక్షణా రహితంగా చితకబాదారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా గోఖలే వర్ధంతి, శివాజీ జయంతి వేడుకలు

గుత్తి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని రాష్ట్ర పెన్షనర్ల కార్యాలయంలో గురువారం స్వాతంత్ర సమరయోధుడు గోపాలకృష్ణ గోఖలే 111 వర్ధంతి వేడుకలను, ఛత్రపతి శివాజీ 396వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రెసిడెంట్ స్వర్ణాంబ, అధ్యక్షుడు అబూబకర్, కోశాధికారి కుళ్లాయిబాబు, కార్యదర్శి రామ్మోహన్, ఫక్రుద్దీన్, నారాయణరెడ్డి, దేవదాస్, శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

# నవమికి ఎద్దుల పరుగు పందెం పోటీలు

### - సునీత శంకర్‌లాల్‌నాయక్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు

గోరంట్ల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



గోరంట్ల మండలంలోని కరావులపల్లి తాండా గ్రామంలో అభయ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద సునీత శంకర్‌లాల్‌నాయక్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు నిర్వహిస్తారని నిర్వాహకులు లాయర్ తిప్పేనాయక్ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మందలపల్లి ఉమ్మడి గ్రామ పంచాయతీ పెద్దమనుషుల సమక్షములో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని మార్చి 28న ఎద్దుల పందెల పోటీలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతాయన్నారు. ఈ పందెంలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి ఒక లక్ష రూపాయలు, రెండవ బహుమతి 70 వేలు, మూడవ బహుమతి 50 వేలు, నాల్గవ బహుమతి 30 వేలు అందచేయడం జరుగుతుంది. ఈ పందెంలో పాల్గొనే ఎద్దులకు ఎలాంటి మత్తుపానీయాలు త్రాగించరాదని నిబంధనలు సూచించారు. ఈ ఎద్దుల పందెంలో పాల్గొనే వారికి వరుస నెంబర్లు వుండవని ఈ పందెంలో పాల్గొనే ఎద్దుల నిర్వాహకులు ఒక్కొక్కరు ఈ నెల 20 నుండి మార్చి 27వ తేదీలోపు 1000 రూపాయలు చెల్లించి రశీదు పొందాలన్నారు. మరిన్ని వివరాలకు 9440848975కు సంప్రదించాలని వారు కోరారు.

# ఉపాధ్యాయుని కుటుంబాన్ని ఆదుకోండి

### - జిల్లా విద్యాశాఖ అధికారికి...ఏపిటిఎఫ్ 1938 యూనియన్ నాయకులు వినతి

గోరంట్ల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ఉపాధ్యాయుని కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ ఏపిటిఎఫ్ 1938 యూనియన్ నాయకులు గురువారం జిల్లా విద్యాశాఖాధికారికి వినతిపత్రం అందచేశారు. ఈ నెల 17వ తేదీన గుడిబండ మండలం వెూవురుగుండు ప్రాధమిక పాఠశాలలో ఉపాధ్యాయు నిగా పనిచేస్తున్న జి.ఆదినా రాయణ విధులకు హాజర య్యే క్రమంలో వస్తుండగా పరిగి మండలం ధనాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మరొక ఉపాధ్యాయుడు తుమ్మలప్ప తీవ్రంగా గాయపడడం బాధాకరమైన విషయమన్నారు. జిఓమేరకు ఎంటీఎస్ ఉపాధ్యాయుడు మృతిచెందినప్పుడు అతనికుటుంబాన్ని ఆదుకోవడం లక్ష్యంగా అందించే 5 లక్షల ఎక్స్‌గ్రేషియా కుటుంబానికి అందించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కాలువ సురేంద్ర జిల్లా విద్యాశాఖ అధికారి కృష్ణప్పకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు సాయిశంకర్, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

# గేట్స్‌లో హానర్ అవార్డుల ప్రదానోత్సవం

గుత్తి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో అకాడమిక్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన ఎంబీఏ, ఎంసీఏ, డిప్లమా విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా కళాశాల ఎండి రఘునాథ్‌రెడ్డి, కరస్పాండెంట్ వికె పద్మావతి, డైరెక్టర్ శ్రీవాణిలు మాట్లాడుతూ విద్యార్థులు తమ ఉన్నత భవిష్యత్తును మరింతగా తీర్చిదిద్దుకునేందుకు ఈ ప్రోత్సాహకాలను అందించడం జరుగుతోందన్నారు. ఈ అవార్డులు విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయన్నారు. ఈఅవార్డుల ప్రదానంసందర్భంగా విద్యార్థుల తల్లితండ్రులు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ విద్యార్థుల భవిష్యత్తును మలచడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ నమ్రత, ఏఒ ఇంతియాజ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ముస్లింలకు ఒక గంట ముందుగా వెళ్ళుటకు అనుమతి..

కొత్తచెరువు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు అకాడమిక్ క్యాలెండర్ 202526 ప్రకారం పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల సౌకర్యార్థం జిల్లాలోని ఉర్దూ మాధ్యమ పాఠశాలల పని వేళలో స్వల్ప మార్పు చేయడం జరిగిందని డీఈవో జి కృష్ణప్ప తెలిపారు రంజాన్ మాసం సందర్భంగా జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒక గంట వరకు పాఠశాలలు నిర్వహించబడతాయి ఈ సవరించిన పని వేళల రంజాన్ మాసం కి మాత్రమే వర్తింప బడతాయి రంజాన్ మాసం ముగిసిన అనంతరం యధావిధిగా సాధారణ సమయాల ప్రకారం నిర్వహించబడతాయి జిల్లాలో ఇస్లాం మతాన్ని అనుసరించే ప్రభుత్వ ఉద్యోగులు అవుట్సోర్సింగ్ మరియు కాంట్రాక్టు ఉద్యోగులకు రంజాన్ మాసం కాలంలో ప్రతి పని దినంలో సాధారణ ముగింపు సమయాన్ని కంటే ఒక గంట ముందు పాఠశాలలు మరియు కార్యాలయం నుంచి వెళ్ళుటకు అనుమతి ఇవ్వబడినది నీ డీఈవో తెలిపారు.

# ఉరవకొండ నుండి అమ్మవారిపేటకు శ్రీరాముని నూతన రథం

### -రూ.18 లక్షల వ్యయంతో నూతన రథం తయారీ

ఉరవకొండ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



క్రేన్ సాయంతో రథాన్ని ట్రాక్టర్‌లో ఎక్కిస్తున్న దృశ్యం

ఉరవకొండ పట్టణం నుండి బుక్కరాయసముద్రం మండలం అమ్మవారిపేటలోని శ్రీరాముని ఆలయ నూతన రథాన్ని ఆలయ కమిటీ బాధ్యులు గురువారం తరలించారు. పట్టణంలోని గవిమఠ ఆవరణంలోగల రథాల తయారీలో నిష్ణాతులు ప్రముఖ తిప్పయ్య ఆచారీ బృందం నూతన రథాన్ని తయారు చేయగా ఇందుకు ఆలయ కమిటీ 18 లక్షల రూపాయలు వ్యయం చేసినట్లు తెలిసింది. ఇక్కడ రథానికి పూజా కార్యక్రమాల అనంతరం రథాన్ని క్రేన్ సాయంతో ట్రాక్టర్‌లో కొలువుదీర్చి జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ తరలించారు. అమ్మవారి పేటలోగల రామాలయంకు నూతన రథం తయారు చేయించామని ప్రతి ఏడాది శ్రీరామ నవమికు రథోత్సవం నిర్వహిస్తామని ఆలయ కమిటీ పెద్దలు తెలిపారు.

# బాధిత కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం

### ఆపన్న హస్తంగా నిలుస్తున్న రిటైర్డ్ టీచర్ నాగేంద్ర ప్రసాద్

కొత్తచెరువు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

కొత్తచెరువు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శేషంపల్లి పెద్దన్న ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు ఆయన భార్య చాలా రోజుల క్రితమే మృతి చెందింది ఆయన కుమారుడు రాజు ఓ ఎలక్ట్రాన్ మీడియాలో విలేకరిగా పనిచేస్తున్నారు, చిన్నప్పుడే తల్లి మరణించడం , కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న తండ్రిని కోల్పోవడంతో అతను నిస్సహాయ స్థితిలో ఉండిపోయారు కొత్తచెరువుకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు నాగేంద్రప్రసాద్ స్పందించి వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకుని దహన ఖర్చులకోసం పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు నాగేంద్ర ప్రసాద్ కి ఎంత రుణపడి ఉంటామని ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు కొత్త చెరువు పట్టణంలో ఇలా ఎంతోమంది నిరుపేదలకు కష్టాల్లో ఉన్న కుటుంబాలకు తన వంతు సహాయం చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు ఆపన్న హస్తంగా నిలుస్తున్న రిటైర్డ్ ఉపాధ్యాయులు నాగేంద్ర ప్రసాద్ పలువురు నేతలు ప్రశంసిస్తున్నారు.

# స్కూటీని అడ్డగించి మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ త్వరితగతిన చేదించిన పోలీసులు

బ్రహ్మసముద్రం (కళ్యాణదుర్గం), ఫిబ్రవరి 19 : ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండలం గొంచిరెడ్డిపల్లి గ్రామ శివారు ప్రాంతంలో చోటుచేసుకున్న చైన్ స్నాచింగ్ ఘటన స్థానికంగా కలకలం రేపింది. నంజాపురం గ్రామానికి చెందిన ఓ మహిళ అవసరం నిమిత్తం స్వగ్రామా నికి స్కూటీపై వెళ్తుండగా, గుర్తు తెలియని యువకుడు ఆమె వాహనాన్ని అడ్డగించి మెడలో ఉన్న సుమారు 40 గ్రాముల బంగారు గొలుసును లాక్కొని పరారయ్యాడు. ఘటనపై సమాచారం అందుకున్న వెంటనే ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. ఎస్ఐ సాయికుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన వేగవంతమైన చర్యల ఫలితంగా బాధితురాలికి చెందిన బంగారు గొలుసును త్వరితగతిన రికవరీ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ సాయికుమార్ మాట్లాడుతూ, మహిళలు ఒంటరిగా ప్రయాణించే సమయంలో మరింత అప్రమత్తంగా ఉండాలని, అనుమానా స్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పోలీసుల చురుకైన స్పందనతో కేసు త్వరగా పరిష్కారమవడంతో బాధితురాలు ఊపిరి పీల్చుకొని పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కుంచిటిగ వక్కలిగలు మడకశిరకు తరలిరండి

అగళి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

నియోజకవర్గంలోని కుంచిటిగ వక్కలిగ సంఘం నాయకులు 21వ తేది శనివారం ఉదయం 10 గంటలకు కుల బాంధవులు ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు కుంచిటిగ వక్కలిగ సంఘం మాజీ గౌరవాధ్యక్షులు అలుకూరు కాంతరాజు, కోడిపల్లి కామరాజులు కోరారు. నియోజకవర్గంలో కుంచిటిగ వక్కలిగ కాల పరిమితి ముగిసినందున నియోజకవర్గంలో కొత్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకొనుటకు ముఖ్యమైన విషయాలను చర్చించుటకుగాను నియోజకవర్గంలోని కుంచిటిగ వక్కలిగలు అందరూ హాజరు కావాలని కోరారు. శనివారం ఉదయం 10 గంటలకు మడకశిరలోని బేగార్లపల్లి క్రాస్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న కుంచిటిగ, వక్కలిగ కళ్యాణ మంటపం దగ్గరకు హాజరు కావాలని కోరారు.

# పెండింగ్ జీతాల మంజూరు కై ధర్నా

పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

2025 సం నుండి పెండింగ్లో ఉన్న జీతాలను వెంటనే మంజూరు చేయాలని ఆశ వర్కర్లు గురువారం డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం ముందు ధర్నా, బయటా యింపు నిర్వహించారు.2025 అక్టోబర్ ,నవంబర్, డిసెంబర్ 2026 జనవరి, 4 నెలల పెండింగ్ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిఎంహెచ్వో కార్యాలయం ఎదుట గంటలపాటు బైఠాయించి అనంతరం వ్యక్తిగత అర్జీలను ఆర్డీవో, డిఎండిహెచ్వో కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బికె. రాధమ్మ, ప్రధాన కార్యదర్శి ఎన్. సౌభాగ్య కోశాధికారి పి.రమాదేవి జిల్లా ఆఫీస్ బేరర్స్ అంజినమ్మ, ముంతాజ్, మహాలక్ష్మి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎల్. నరసింహులు, కోశాధికారి లక్ష్మీ నారాయణ,ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బి.సాంబశివ, ఆఫీస్ బేరర్స్ పైపల్లి గంగాధర్, అంకె. ముత్యాలు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సాకె. వెంకటేష్ తో పాటు పెండింగ్ జీతాలు వున్న ఆశాలు పాల్గొన్నారు. తొలుత జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఆశ వర్కర్లు సిఐటియు నాయకులు ర్యాలీగా వెళ్లి డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం ముందు బైఠాయించారు. కొంతసేపు వైద్య శాఖ సిబ్బందికి సిఐటియు నాయకులకు వాగ్వివాదాలు జరిగాయి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశాలకు ప్రభుత్వము ఇచ్చే గౌరవ వేతనమే అరకొరగా ఉంటే నాలుగు నెలల నుంచిపెండింగ్ జీతాలు ఇవ్వడంలో అధికారులు పూర్తిగా విఫలం మైనారని.వారి కుటుంబాల పోషణ ఎలా చేస్తారన్నారు. నిర్దిష్టంగా పెండింగ్ జీతాలు ఎప్పటి లోపు ఇస్తారో చెప్పేవరకు ఇక్కడి నుంచి మేము కదిలేది లేదని ఆశా వర్కర్లు భీష్మించుకు కూర్చున్నారు. అనంతరం పుట్టపర్తి రెవిన్యూ డివిజనల్ అధికారి సువర్ణ డి ఎం అండ్ హెచ్ ఓ ఫైరోజ్ బేగం ఆశావర్కర్స్ యూనియన్ నాయకుల తో చర్చలు జరిపి 4 నెలల పెండింగ్ జీతాలు వచ్చే నెల మార్చి లోగా ఇచ్చే విధంగా ఉన్నతాధికారుల దృష్టి కీ తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. అధికారులు చెప్పిన హామీ మేరకు ధర్నా విరమించి మార్చి నెలలో పెండింగ్ జీతాలు ఇవ్వని పక్షంలో జిల్లా లోని ఆశా లందరూ సమ్మెకు వెళ్తాతామని జిల్లా అధికారుల దే బాధ్యత అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా లోని వివిధ మండలాల నుండి వచ్చిన ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# సూర్య నమస్కారములతోనే సంపూర్ణ ఆరోగ్యం

కనగానపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



యోగా చేస్తున్న విద్యార్థిని, విద్యార్థులు

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గురువారం యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యోగా సనా కార్యక్రమంలో భాగంగా సూర్య నమస్కారములు విద్యార్థుల చేత చేయించారు. ధ్యానము యోగ గురించి యోగా గురువు అంకె సుబ్బరాయుడు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ఉపాధ్యాయులు చిట్ర ఓబులపతి, నాగరాజు, పిడి. రమేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ బలమైన భరోసా

### పదవ తరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు జిల్లా కలెక్టర్ ఆనంద్, డీఈఓ ప్రసాద్ బాబు, ఏపీసీ శైలజ చేతుల మీదుగా పోస్టర్ల ఆవిష్కరణ

కళ్యాణదుర్గం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న ప్రతిభకు సరైన వేదిక లభిస్తే ఎంతటి విజయ శిఖరాలనైనా అధిరోహించవచ్చని మరోసారి నిరూపించేందుకు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్‌ముందుకువచ్చింది. కళ్యాణదుర్గం నియోజకవర్గం లోని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని, పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ప్రతిభా పురస్కారాల్ను ప్రకటించింది.ట్రస్ట్ ఫౌండర్ బద్దే నాయక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అధికారికంగా శ్రీకారం చుట్టుతూ, ప్రతిభా పురస్కారాల పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆనంద్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు, ఏపీసీ శైలజలు ట్రస్ట్ సభ్యులతో కలిసి బుధవారం ప్రతిభ పురస్కారాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఛైర్మన్ బద్దే నాయక్ ప్రతిభ అవార్డుల వివరాలను వెల్లడిస్తూ ప్రతిభకు తగిన గౌరవం,ప్రోత్సాహకబహుమతులుగా ప్రథమబహుమతి 10,000, ద్వితీయబహుమతి: 7,000, తృతీయ బహుమతి: 5,000లను అందజేయనున్నట్లు తెలిపారు. ఈప్రతిభా పురస్కారాలను రెండు విభాగాల్లో అందజేస్తామని, కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ఐదు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, పదవ తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో టాప్3లో నిలిచిన విద్యార్థులకు ఈ అవార్డులు అందజేస్తామన్నారు. డివిజన్ స్థాయిలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులందరినీ కలిపి డివిజన్ స్థాయిలో టాప్3లో నిలిచిన ప్రతిభావంతులకు ప్రత్యేకంగా పురస్కారాలు అందజేస్తామన్నారు. ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో ఇస్రో కేంద్రాన్ని సందర్శించే విజ్ఞాన యాత్రకు తీసుకువెళతామన్నారు. ఈ యాత్ర శ్రీహరికోట లేదా బెంగళూరులోని ఇస్రో కేంద్రానికి నిర్వహించనున్నారు. ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభతో కుటుంబానికే కాదు, నియోజకవర్గానికీ గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నట్లు ట్రస్ట్ ఛైర్మన్ బద్దే నాయక్ తెలిపారు.

# భూ సమస్యలను త్వరగా పరిష్కరించండి- కూటమి నాయకులు

### రికార్డు ప్రకారం బాధితులకు న్యాయం చేయండి హైకోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ

రొద్దం, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

భూ సమస్యలను త్వరగా పరిష్కరించి అర్హులైన పేదలకు న్యాయం చేయమని కూటమి నాయకులు హైకోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ తాసిల్దార్ ఉదయ్ శంకర్ రాజుకు తెలియజేయడం జరిగింది చాలా కాలంగా గౌరాజపల్లి గ్రామానికి చెందిన కొంతమంది పేదలకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో భూ పంపిణీ చేయడం జరిగింది అప్పటినుండి సమస్యగానే ఉండిపోయిందని ఎన్ని ప్రభుత్వాలు మారిన ప్రజాప్రతినిధులు అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు ఇప్పటికైనా న్యాయం చేయాలంటూ బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపకుడు శివరామకృష్ణ దగ్గరకు పోయి సమస్యను తెలియజేయగా శివరామకృష్ణ ఆధ్వర్యంలో భూమి కొలతలు వేయడం జరిగింది గురువారం కూటమి నాయకులు శివరామకృష్ణ బాధితులు అందరూ కలిసి తాసిల్దార్ కార్యానికి వెళ్లి సమస్యను తెలియజేయగా 21 వ తారీఖున భూమి సర్వే చేయించి బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. మండల పరిధిలో ఇలాంటి సమస్యలు చాలా ఉన్నాయని వాటిని కూడా రికార్డును పరిశీలించి తగిన న్యాయం చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మాధవ నాయుడు చిన్నప్పయ్య వెంకటరామిరెడ్డి టైలర్ ఆంజనేయులు మారెప్ప యు నరసింహులు వీరాంజనేయులు చైతన్య వేదిక రాయలసీమ కోఆర్డినేటర్ చల్లపల్లి ఈశ్వర్ జిల్లా గౌరవాధ్యక్షుడు కదిరప్ప నియోజకవర్గం గౌరవ అధ్యక్షుడు రిటైర్డ్ విఆర్ఓ గోవిందప్ప పెనుకొండ మండలం సోషల్ మీడియా ఇన్చార్జి రాజశేఖర్ బాధిత కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

# కదిరి సన్నిధి సింహాసనంపై కృష్ణరాయల శాసనం

పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:

శ్రీ సత్య సాయి జిల్లా కదిరిలో కొలువైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధి కళ్యాణ మండపంలోని సింహాసనంపై శ్రీకృష్ణదేవరాయల వారి ఏకవాక్య శాసనాన్ని గుర్తించినట్టు చరిత్రకారుడు మైనాస్వామి చెప్పారు. విజయనగర సామ్రాజ్య కాలం నాటి ఆలయ నిర్మాణాలు వాటి విశేషాలు అనే అంశంపై పరిశోధనలో భాగంగా ఆలయ ఈవో వి. శ్రీనివాసరెడ్డి తో కలిసి గుడిలోని శాసనాలను పరిశీలించినట్లు గురువారం నాడు ఆయన వివరించారు. ప్రధాన దేవాలయానికి దక్షిణ భాగానగల కళ్యాణ మండపంలోని సింహాసనాన్ని "విజయనగర చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల ఆదేశం మేరకు రాజ ప్రతినిధి తిమ్మప్ప నాయుడు" శ్రీ లక్ష్మి నరసింహ స్వామివారికి సింహాసనాన్ని నిర్మించాడు. స్వామివారి ఉత్సవ విగ్రహాలను సింహాసనంపై ఉంచి కళ్యాణోత్సవాలను నిర్వహించడానికి వీలుగా అద్భుత శిల్ప సంపదతో ఒక సింహాసనాన్ని ప్రత్యేకంగా కళ్యాణ మండపంలో నిర్మించినట్టు, కళ్యాణ మండపాన్ని సైతం రాయల వారే కట్టించి ఉంటారని చరిత్రకారుడు పేర్కొన్నారు. సింహాసనం పాదపీఠంపై శ్రీకృష్ణదేవరాయల ఏకవాక్య తెలుగు శాసనాన్ని గుర్తించినట్టు మైనాస్వామి తెలిపారు. కీర్తి ముఖాలు, దేవ కోష్టాలు, సింహాలు తదితర శిల్పాలతో సింహాసనాన్ని అలంకరించగా, తూర్పు వైపున కూర్చుని నమస్కరిస్తున్న గరుడ శిల్పం ఎంతో అద్భుతంగా ఉందని ఆయన వివరించారు. శ్రీకృష్ణదేవరాయలకు చెందిన మరో దాన శాసనం గుడి పడమర గోపురం సమీపంలో కలదన్నారు. కాగా విజయనగర సామ్రాజ్య కాలం నాటి నిర్మాణాలు, ఆలయాలు, శాసనాలపై మైనాస్వామి కొనసాగిస్తున్న పరిశోధన ప్రశంసనీయమని ఈవో శ్రీనివాసరెడ్డి అన్నారు. కదిరి కోవెలపై మైనాస్వామి కలం నుండి ఒక పుస్తకం రావాలని ఆయన అభిలషించారు.

# మండల అభివృద్ధిపై ఆర్డీవో సమీక్ష

పుట్టపర్తి రూరల్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త

పుట్టపర్తి మండల ప్రజా పరిషత్ కార్యలయంలో మండల, పంచాయతీల అభివృద్ధిపై ఆదివారం, అధికారులతో సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. స్థాని ఎంపీడీవో సమావేశ భవనంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో సువర్ణ, ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి, ఎంఈఓ బోల్లె ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. మండల అభివృద్ధి, సమస్యల పైన, కుటుంబ సర్వ పీ ఫోర్ విధానంపై పైన సచివాల సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాటి పురోగతిపై చర్చించారు. ప్రభుత్వమం ప్రైవేటు, (ప్రజలు భాగస్వామ్యంతో పధకాల పురోగతి పై సమీక్ష సమావేసం నిర్వహించారు. పేదరిక నిర్మూలన మండలంలోని కుటుంబాలకు సహాయం చెయుటకు. ఆర్థికంగా భరోసా ఇచ్చుటకు గాని, వస్తురూపమైన సహాయం చేయడం గాని నైపున్యాత శిక్షన ఇచ్చేందుకు ఎవరెవరు ముందుకు వస్తున్నారు తెలపాలన్నారు. ఈ విషయంపై ఉద్యోగులతో చర్చించారు. పుట్టపర్తి మండలంలో బంగారు కుటుంబాలు 805 కలవని, వారిలో 253 బంగారు కుటుంబాలకు అనుసందానం అయ్యాయని మిగిలినవి అనవంధానం చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చే వారికి అనుసందానం చేయాలని ఆమె కోరారు. అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని మండలంలో 100 శాతం అమలు అయ్యేటట్లు చూడాలని దానిని సచివా లయాల సిబ్బంది పర్యవేక్షించాలన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై సచివాలయ సిబ్బంది అధికారులు దృష్టికి తీసుకువచ్చారు.

